ఎడిటర్స్ మెయిల్

జి. మనోహర గుప్త—నిజామాబాద్

ఇంత వయస్సు వచ్చాక యింకా ఎందుకండి జమునగారికి యీ సన్మానాలూ సత్కారాలూ లక్షల ఖర్చూ ?

ఖర్చు సుబ్బరామిరెడ్డిది. తను ఖర్చు పెట్టుకుని సన్మానం చేయించుకునేంత వెర్రిదికాదు జమున. నిజానికి సన్మానం చెయ్యవలసిన వయస్సిదే. యీ వయస్సు వచ్చాక కూడా అవీ యివీ అంత బింకంగా పొంకంగా సైజులు తూగుతూ నోరూరించగలిగేలా కాపాడుకోగలిగిందంటే నిజానికి యిప్పుడున్న హీరోయిన్లంతా కలిసి చేసి వుండాల్సింది ఆ సన్మానం ! మొన్న హరనాథ్ సెట్లో జిలుగుపైట 'విన్ను దాచడం నావల్ల కాద'ంటున్నట్టు సిగ్గు పడుతుంటే పైపైకి పొంగే ఎత్తుల్నీ, కాలుమీదకాలు వేసుకు కూర్చున్న తీరులో కులికిన అరటి మానుల్నీ చూసి చూసి మతి పోగొట్టుకున్నాను. అనేశాను చివరికి 'యింక్కడ' కూర్చోలేనని కాళ్ళ వైపు సంజ్ఞ చేస్తూ. పన్నుమీద పన్ను పగలబడి నవ్వుతుంటే ఆ నవ్వూ కళ్ళూ మరింత పాడుచేశాయి నన్ను. తిన్నగా వెళ్ళి మా మంజుల్ని వాటేసుకుని పావుగంట తర్వాత జమునను మరచిపోగలిగాను! ప్రాణాలు తీస్తోంది !

నేను ఆరాధించే ఎన్. టి. ఆర్. నటించిన యుగపురుషుడుపై మీ అభిప్రాయం?

ఏ ఒక్కరో వందమందో వెయ్యిమందో ఆరాధించి ప్రయోజనం వుండదు చిత్రాలకు. చిత్రమంటూ బాగుంటే అందరూ ఆరాధిస్తారు !

నేనూ నా ఫ్రెండ్సూ నటరత్న ఫాన్స్ అసోసియేషన్ ద్వారా తుఫానుబాధితులకు 610 రూపాయలు విరాళంగా యిచ్చాము. మీరేమైనా యిచ్చారా ?

చెప్పానుగా, తుఫాను వచ్చిపోయాక బయట యింత అల్లకల్లోలం జరిగిందని చుట్టుకున్న తువ్వాలుతో అప్పుడే బాత్‌రూంలోంచి బయటకు వచ్చిన మా మంజుల చెబితే తెలిసిందని! సమయం దాటిపోయాక చేసే సహాయాల్లో నమ్మకంలేదు నాకు !

చల్లా శివశంకర్—గద్వాల

ఎత్తుపల్లాల సొగసులో జయప్రద కంటె జయసుధే మిన్న అంటాను. మీరేమంటారు?

కాదనను, కాని జయప్రద బంగారు తీగ చెరుక్కర్ర. ఉేస్టులో ఎత్తుపల్లాలకెంత ప్రాముఖ్యతవుందో తొలి వయస్సు జలదరింపుకి కూడా అంతే వుంటుంది. రాజమండ్రిదగ్గర గోదారికీ పాపికొండల్లో గోదారికీ తేడా ఎంతో యీ యిద్దరికీ అంతే !

నాకీమధ్య మోహావేశం ఎక్కువై పోతోంది మీ సలహా ?

అది ఎక్కువై పోయాక ఏం చెయ్యాలన్నదీ చేసుకోవాలన్నదీ సృష్టే నేర్పుతుంది. మరొకళ్ళని అడగనక్కర్లేదు!

కె. మధునయ్య—కరీంనగర్

మీ రాతలూ మీ భావాలూ మీ మార్గాలూ వేరు. బూజు పట్టిన సినిమా పరిశ్రమలో ఎలా జీవిస్తున్నారు ?

మన భావాలతో ఏకీభవించే మధుపాత్రలెన్నో వున్నాయిక్కడ. జీవితాల్ని సరదాగా హుషారుగా కాఫీకప్పుల్లా వాడుకుని కడిగి భద్రపరచుకునే పరిశ్రమ యిదొక్కటే ! నేను హాయిగా వున్నాను. మీరు బాధపడకండి !

అచ్చం జయప్రదలాటి పిల్ల. నన్ను చూసి నవ్వుతుంది. దగ్గరదగ్గరగా వస్తుంది. కోరిక వుందనిపిస్తుంది. కాని అందుకుందామంటే దొరకదు. ఏమిటి కారణం ?

మనస్సు కావాలంటున్నా శరీరం తొందర చేస్తున్నా ఎక్కడో ఎందుకో తెలియని భయం కన్నెపిల్ల జీవితంలో గూడు కటుకుంటుంది. నరుడి కంటికి నల్లరాయి పగులుతుంది, ముఖంలోకి కాకుండా ఆమె గుర్తించేలా పదేపదే ఎక్కడెక్కడో ఏభాగాల మీదో నిలిపేస్తూ వుండండి చూపు. చూపులు బాణాల్లాటివి. భేదించి పారే

(2 వ పేజీ తరువాయి)

దైనా కొట్టడంగాని, అందునా యింటికి వెళ్ళి కొట్టడంగాని తప్పనేవాళ్ళు వున్నారు, ఎంత నలిగిపోకపోతే అంత ఉద్రేకం వస్తుంది ఒక నిర్మాతకు అనేవాళ్ళూ వున్నారు. కొంతమంది అటూయిటూ కూడా 'పరిస్థితి'ని స్వప్రయోజనానికి వాడుకుందుకు తయారవడం కూడా సహజమే యీ పరిశ్రమలో. ఏ యిద్దరికీ పడిచావదు, కాని అందరంఒకటి, యిదంతాయిండస్ట్రీ అంటూ వుంటారు. విజ్ఞత అనుభవం గల వ్యక్తులు యిలాటి అవకాశవాదుల్ని దగ్గరకు చేర్చరు. మోహన్‌బాబు లక్ష్మీకుమార్‌మీద ఆర్టిస్టుల అసోసియేషన్‌లో కంప్లయింటు యిచ్చాడు. పోలీస్ రిపోర్టు కూడా యిచ్చాడు. ఎవరి 'విచారణ' ఎంతవరకూ వచ్చిందన్నది యింకా తేలలేదు. మోహన్‌బాబు తప్పే చేసివుంటే నిర్మాత అతణ్ణి నలుగుర్లోనూ నిలబెట్టి కడిగేసి వుండచ్చు. తప్పు తేలితే అందరూ అతణ్ణే మందలించేవారు. ఒక మనిషిని ఒక మనిషి కొట్టిరావడం అన్న స్థాయి ఎంత మాత్రం ఉచితంకాదని కాగడా యిప్పుడేకాదు—అనేకసార్లు అనేక సందర్భాల్లో వ్యాఖ్యానించింది. ఇప్పుడూ అదే కాగడా భావం. మోహన్‌బాబు అభివృద్ధి దశలోవున్న చక్కటి ఆర్టిస్టు. రాగా పోగా 'కుర్ర' తనం. లక్ష్మీకుమార్ అన్ని విధాలా స్థిరత్వం విజ్ఞత సౌహార్దం గల నిర్మాత. జరిగింది మాత్రమే దుస్సంఘటన. అయితే తాజా వార్తల ప్రకారం యీ యిద్దరూ ఆల్‌రెడీ స్పర్ధలు, వదులుకుని రాజీ పడిపోయారు !

ఎడిటర్స్ మెయిల్

స్త్రాయి భయాన్ని. తనకున్నవి ఏవేవి ఎందుకెందుకో ఖచ్చితంగా తేలిపోయాక అందులోంచి పుట్టే బాధ సలిపి సలిపేస్తుంది కన్నెపిల్లని!

సి. శివశంకర్—గద్వాల

నన్ను ఒక స్నేహితుడు నమ్మకద్రోహం చేశాడు. వాడి చెల్లెలికి నేను అన్యాయం చెయ్యనా?

ఆడపిల్లల్ని అన్యాయం చేసేవాడు పైజన్మకి పిచ్చికుక్కయి పుడతాడు. మీరు నారీఢరుగా మాత్రమే పుట్టాలని నా కోరిక!

రామకృష్ణ—ఉండి

బొమ్మరిల్లులో మాధవి బాగాలేదు. కారణం?

ఆడపిల్ల బాగుందనిపించినా బాగుండలేదనిపించినా మన చూపే అందుకు కారణం. ప్రతి పిల్లా బాగుంటుంది ఎక్కడో ఒకచోటైనా. ఎక్కడ బాగాండలేదంటారు మీకామె!

తారలు అవుట్‌డోర్స్‌కు చిత్రంలో నటించడానికి వెడతారు. మరి వాళ్ళ అమ్మలెందుకు వెడతారు?

అటునుంచి అటే ఎవడో కాజేసుకుపోకుండా కాపాడుకుందుకూ, వచ్చేప్పుడు మరోపదివేలో పాతికవేలో పెట్టినిండా సర్ది (కొందరు) తెచ్చుకుందుకూ. రసిక వరేణ్యులెందరులేరు గనుక అవుట్‌డోర్స్‌లో!

నా రాసి సింహం. ఎప్పుడు చూపినా దినఫలాల్లో 'వృత్తిలో శ్రమ' 'అనంతరం సుఖవంతంగా వుంటుంది' అనే రాస్తారు. ఇవన్నీ నిజమేనా?

అప్పుడప్పుడు నిజం అవుతాయి. 'త్రిప్పట, స్త్రీ సౌఖ్యం' అని రాసిందొకరోజున ఆంధ్రపత్రిక నాకు. ఓ పనిమీద తెగ తిరిగాను రోజంతా. సాయంత్రానికి ఓ గున్నమావిడిలాటి కొత్త పిల్లకొంపకి చేరాను. 'త్రిప్పట జరిగిపోయింది' 'స్త్రీ సౌఖ్యం' నిజమౌతుందో కాదో తేల్చుకుందామని వచ్చాను అన్నాను. ఆంధ్రపత్రికమీద అభిమానం ఎక్కువ ఆమెకు. దాని పరువు నిలబెట్టి 'తరచుగా చదువుతూ వుండండి' అని లాలించి పంపించింది!

ఆర్. శ్రీరామచంద్రమూర్తి—వినుకొండ

దీప వయస్సు ఎంత వుంటుందంటారు యదార్థానికి?

విగ్రహంలో తేడా తప్పితే తక్కినదానికి వయస్సుండదు. పెరగడం తరగడం అన్నవి మన శక్తినిబట్టీ మన సైజునుబట్టీ జరుగుతాయి!

ఆర్. ప్రకాశరావు—గుంటూరు

పంజాబీ స్త్రీలు చాలా సెక్సీగా ఎదుగుతు. కారణం?

చదువూ స్వంధ్యా భయంలేనిస్వేచ్ఛా కల్చరూ బలమైనతిండీ తరచుగా దొరికే సుఖమూ. మన వాళ్ళు యింకా పంజరంలో చిలకలే. యింత పెడుతుంటే తిని బ్రతకడం తప్పితే స్వేచ్ఛ లేదు!

పప్పు రామయ్య—మండపేట

మరోచరిత్రలో హీరోయిన్ సరిత ముఖంలో కళ కనిపించలేదు. హీరోకీ విలన్‌కీ ఏంకనిపించినట్టు?

మనక్కనిపించినవే! మందు కొట్టినప్పుడు దొరికితే తెలుస్తుంది వాటి అసాధారణమైన విలువ!

పేరకం హరిగోపాలరావు—విజయవాడ

నలభైఏళ్ళ ఆడదికూడా యిరవైయ్యేళ్ళ కుర్రాడు అదోలా చూడగానే కంగారు పడుతుంది. కారణం ఎక్కడుంది?

ఆడతనానికీ మగతనానికీ వయస్సుతో సంబంధం వుండదు. చిన్నవాడితో 'పెద్దది'గానూ ఎడ్డస్టుకాగలదు. పెద్దవాడితో 'చిన్నది'గానూ ఎడ్జస్టు కాగలదు ఆడది. కంగారుకు కారణం ఎక్కడో ఏర్పడ్డ జలదరింపు!

కుటుంబంతో తెలుగు సినిమాకి వెళ్ళాలంటే భయంగావుంది. ఏమిటి మీసలహా?

మీరు వెళ్ళద్దు. వాళ్ళని పంపించండి. హాయిగా చూసొస్తారు చెక్కుచెదరకుండా. మీ భయాలు కుటుంబానికి రుద్దడం భావ్యంకాదు!

ప్రభుత్వాల్లోనూ సినిమాల్లోనూ కూడా ముసలివాళ్ళదే రాజ్యం. ఎప్పుడు మారుతుందీ ధోరణి?

యువతలో శక్తి చచ్చి కూర్చున్నప్పుడంతే మరి!

అందమైన ఆడపిల్ల వెనుకలూ ముందులూ చూస్తూంటే నాకు మతిపోతుంది. అవి వూహించుకుని ఏమేమో అయిపోతాను. మీకూవుందా యీజబ్బు?

ఒంట్లో రక్తమున్న ప్రతివాడికీ వుంటుంది—పైకి ఒప్పుకుని చావడేతప్ప!

దేవుడు ఆడదానికే అన్ని అందాల్నీ ధారపోశాడు. మరి మగవాడికేమి యిచ్చినట్టు?

ఉప్పెనలా విరుచుకుపడి హోరుగాలిలా ప్రతిభాగాన్నీ చిందరవందరచేసి పారేసే అనంత శక్తిని. బంగారం విలువ బంగారానిదే. కంసాలి దెబ్బ కంసాలిదే!

బొమ్మరిల్లులో మోహన్‌బాబు రాజుబాబును పక్కలోంచి లేపేసి ఆతడిపెళ్ళాం రమాప్రభ దగ్గర పడుకుంటాడు. ఎంతధైర్యం?

ఆడదిచ్చే అలుసే మగవాడి ధైర్యం. మగవాడి అసమర్థతే ఆడదాని సమర్థత!

ఎస్. ఆర్. స్వామి—రాజమండ్రి

ఈ రోజుల్లో యింకా సుఖరోగాలెక్కడున్నాయి అన్నారు మీరు ఒక సంచికలో. మా వూళ్ళో యిప్పటికీ చాలామందికి వున్నాయి. ఏమంటారు?

అవసరాలు తప్పితే ఆరోగ్యానికి చెందిన చింత తక్కువ కొందరికి. ఆరోగ్యం మీదకూడా తరచు ఓకన్నేసి వుంచే అవసరాలెన్ని తీర్చుకున్నా ట్రబులుండదు. మద్రాసులో కనిపించని రోగాలక్కడ ఎందుకింకా వున్నట్టో మీరే నిర్ణయించుకోండి!

